భారత ప్రధానమంత్రిని కలిసిన జూపల్లి రామేశ్వర్ రావు...




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరపండి: మంత్రి పొన్నం ప్రభాకర్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 314 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శుక్రవారం 08 నవంబర్ 2024

# నేడు యాదాద్రికి సిఎం రేవంత్

పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం




# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత



- పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి
- ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు
- దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు
- సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి
- ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం

వివరాలు 2లో

# తెలంగాణలో పలువురు డీఎస్పీల బదిలీ




**హైదరాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు డీజీపీ ఇవాళ (గురువారం) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న అధికారి ఎస్ఆర్ దామోదర్ రెడ్డిని అంబర్‌పేట్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న జీ మహేశ్ బాబుని కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు.

వివరాలు 2లో

# జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే....

- యోగా చేసి ట్రిమ్ముగా తయారై వస్తా
- నీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు
- ఈ రేసింగ్‌తో హైదరాబాద్ ఇమేజ్ పెంచా
- మెఘా కంపెనీపై కేసు పెట్టే దమ్ముందా
- మీడియా సమావేశంలో కెటిఆర్




**హైదరాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** జైలుకు వెళ్లేందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదని బిఆర్ఎస్ నేత కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా మీద ఎందుకు కేసులు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్ములా–ఈ రేస్ విషయంలో మీడియాకు చెప్పిందే.. అక్కడ చెబుతా. గవర్నమెంట్‌గా నిర్ణయం తీసుకున్నానని చెబుతాను. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం తీసుకున్నాను. నా మీద కేసులు ఎందుకు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకా..? ప్రపంచపటంలో హైదరాబాద్‌ను నిలబెట్టినందుకా..? బెంగళూరును దాటి హైదరాబాద్‌లో ఐటీ ఎగుమతులు పెంచినందుకా..? పారిపోతాయన్న కంపెనీలను కాపాడినందుకా..? దిగ్గజ కంపెనీలకు డ్రీమ్ డెస్టినేషన్‌గా మార్చినందుకా..? కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసినందుకా..? అని సూటిగా ప్రశ్నించారు. అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేడు. నువ్వు ఎన్ని వేషాలు వేసినా.. మేం నిన్ను విడిచిపెట్టం. ఆరు గ్యారెంటీలను

వివరాలు 2లో

# రేవంత్ రెడ్డి ఒకే ఒక్కడు

- పుస్తకాన్ని ఆవిష్కరించిన పిసిసి చీఫ్

**హైదరాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డిపై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి



నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని .. ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

# కుటుంబ సర్వేను విజయవంతం చేయండి



- చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు సిఎస్ ఆదేశం

**హైదరాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై గురువారం ప్రత్యేకాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే ప్రక్రియ రేపటితో పూర్తవుతుందని, ఈ నెల 9 నుండి అసలు సర్వే మొదలవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను చైతన్యపర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

# వ్యాపారానికి కాదు.. గుత్తాధిపత్యానికి వ్యతిరేకం



- బిజెపి విమర్శలపై రాహుల్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే 'ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యాపారంలో గుత్తాధిపత్యం కారణంగా మిగతా వారు అవకాశాలు కోల్పోతారని అన్నారు. భాజపా లోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తానని అన్నారు. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం అన్నారు. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి తాను పూర్తిగా విరుద్ధం అన్నారు. మేనేజిమెంట్ కన్‌స్టలెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను' అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై వివరణ ఇచ్చారు.

## అత్తాపూర్‌లో సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీ

**హైదరాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. స్టేషన్‌లోని ఫైల్స్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని, కమిషనరేట్ పరిధిలో ఇదే అత్యంత సీరియస్ సమస్యగా మారుతోందదన్నారు. అందరూ సీరియస్‌గా పనిచేయాలని, అనుమానిత ప్రాంతాలు, వ్యక్తులపై నిఘా వేసి ఉంచాలని పోలీసులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండొద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు వివరించాలని ఆదేశించారు.

## ఏసీబీకి చిక్కిన మహబూబ్‌నగర్ డీఈవో

### రూ. 50 వేలు లంచం తీసుకుంటు రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుబడ్డ రవీందర్

**మహబూబ్‌నగర్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓ ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్ గురువారం ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉపాధ్యాయుడికి దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈఓకు విజ్ఞప్తి చేశాడు. డీఈవో రూ.50,000 లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్‌ను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న డీఈవో ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఇస్తుండగా డీఎస్పీ కృష్ణ గౌడ్ బృందం డీఈఓను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రూ.50 వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

## కులగణన సర్వేలో అంతా పాల్గొనాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ప్రారంభమైన కులగణన సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని, ఊరూరా ఉత్సాహంగా, ఉద్యమంగా కార్యక్రమం సాగాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆకాంక్షించారు.దేశంలో కులగణనకు మొదటి అడుగు తెలంగాణలో పడిందని, దీంతో ప్రజల స్థితిగతులు తెలుస్తాయని చెప్పారు. ప్రతీ ఒక్కరు తమ సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని సీతక్క తెలిపారు.

## భారత ప్రధానమంత్రిని కలిసిన జూపల్లి రామేశ్వర్ రావు...





**హైదరాబాద్, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** మై హోమ్ గ్రూప్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు, కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ జూపల్లి రాము రావు గురువారం (నవంబర్ 7న) ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు. జూపల్లి రామేశ్వర్ రావు, రామురావు.. ప్రధాని మోదీని ఘనంగా సత్కరించారు. శాలువాతో ఆయన్ను సత్కరించి.. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి విగ్రహ జ్ఞాపికను బహూకరించారు. ప్రధాని మోదీ.. జూపల్లి రామేశ్వర్ రావు, రాము రావుతో ఆప్యాయంగా మాట్లాడారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరపండి: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ,ఎస్సి , ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ,అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఘనంగా జన్మదిన వేడుకలు జరపాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దశాబ్ద కాలం తరువాత విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడానికి 40 శాతం మెస్ చార్జీలు పెంచడం తో పాటు సంక్షేమ హాస్టల్ లలో ,1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదు పాయాలు ప్రభుత్వం అందించడం జరిగింది రాష్ట్రం లో 2 లక్షల రైతు రుణమాఫీ చేయడంతో పాటు ,సన్న వడ్లు 500 బొనస్ తో వడ్ల కొనుగోలు చేస్తున్నారు భారత దేశంలోనే తెలంగాణని వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందడానికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నాడు.



# నేడు యాదాద్రికి సిఎం రేవంత్

- పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
- యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం

**హైదరాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును శుక్రవారం జరుపు కోనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. ఉదయం 8:45 గంటలకు



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు యాదాద్రి అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్‌గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాల న్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల న్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే....

(మొదటి పేజీ తరువాయి)

వదిలిపెట్టం. అప్పుడప్పుడు నువ్వు గోకినట్టు చేస్తే మేం కూడా వివరణ ఇస్తాం ఎందుకంటే ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఇన్ని చెప్పినా కూడా కేసు పెడుతాం అంటే నీ ఇష్టమున్న కేసు పెట్టుకో అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కేటీఆర్ టార్గెట్ అని పేపర్లలో రాస్తున్నారు. ఆరు గ్యారెంటీల అమలు, వడ్ల కొనుగోలు, రైతుబంధు, దళితబంధు, స్కూటీలు ఇచ్చుడు, తులం బంగారం ఇచ్చుడు, గురుకులాలు బాగు చేసే విషయంలో టార్గెట్ ఉండాలి.. టార్గెట్ కేటీఆర్ కాదు. వేస్తే వేసుకో.. నాకేం ఫరక్ పడేది లేదు. ఓ రెండు, మూడు నెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతా అంటే నాకేం అభ్యంతరం లేదు. మంచిగా పోతా.. యోగా గిగా చేసుకోని ట్రిమ్‌గా వస్తా.. పాదయాత్ర ఎక్కుతా. నేను భయపడేటోని కాదు. ఈ ఉడుత ఊపులకు భయపడను. గాసిప్స్ పక్కకు పెట్టి.. గవర్నమెంట్ మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఇకపోతే మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదకు ఏసీబీని పంపే దమ్ముందా..? అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. నీవు మొగోనివే అయితే మెగా కృష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను ఏసీబీ విచారిస్తుందట.. ఏసీబీ ఫుల్ ఫామ్ తెలుసా రేవంత్ రెడ్డికి.. తెలుసనుకో.. బ్యాగులతో తిరిగినోడికి ఎందుకు తెల్వదు. ఏసీబీ అంటే యాంటీ కరప్షన్ బ్యూరో. ఏసీబీని కరప్షన్‌కు వ్యతిరేకంగా వాడాలి. ఇందులో కరప్షన్ ఏదుంది.. కాకరకాయ ఏదుంది. నేను అడుగుతున్నా చెప్పు. ఫార్ములా-ఈ రేస్ హైదరాబాద్‌లో ఉండాలని చెప్పి హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు పంపిన మాట వాస్తవం. దాంట్ల నేను ఏమైనా దాచుకుంటినా..? నాకు ఏమైనా వచ్చాయ..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ రేస్ రద్దుతో హైదరాబాద్‌కు నష్టం కలిగించినా రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలి. హైదరాబాద్ ఇమేజ్ దెబ్బ తీశావు. రేవంత్ రెడ్డిది తెలివితక్కువ నిర్ణయం. ఆగస్టు 25న నరికిందు రేవంత్ రెడ్డి.. 2036 ఒలిపింక్స్‌ను ఇక్కడికి తెస్తడట. ఎంత ఖర్చు అయితదో తెలుసా ఈ సీఎంకు. 2016 ఒలిపింక్స్‌కు రియోలో లక్షా 8 వేల కోట్లు, 2020లో టోక్యోలో 2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఈ ఖర్చు మన బడ్జెట్ అంత. ఈ మొగోడు ఒలింపిక్స్ హైదరాబాద్‌లో పెడుతాడట. 50 కోట్లకే ఒర్రుతుండు. నీ ముఖానికి అయితదా..? అంతర్జాతీయ ప్రమాణాతో ఈవెంట్ నిర్వహించడం తెలుసా..? అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. చేతనైతే మెగా ఇంజినీరింగ్ మీద పెట్టు కేసు. సుంకిశాలలో గోడ కూలిపోయింది 80 కోట్లు నష్టం వచ్చింది. దమ్ముంటే బ్లాక్ లిస్ట్‌లో పెట్టి మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదికి ఏసీబీని పంపు.. ఈస్టిండియా కంపెనీ అన్నావు కదా..? నీవు మొగోనివి అయితే పంపు.. ఏసీబీ కేసు పెట్టు. అవసరమైతే 50 లక్షలతో దొరికిన బ్యాగ్‌మెన్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. ఇవాళ రేస్ రద్దు చేయడం కారణంగా జరిగిన నష్టానికి రేవంత్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేశాం. మీరు బ్యాడ్ ఇమేజే క్రియేట్ చేస్తున్నాం. హైడ్రా పేరుతో విశ్వనగరం విజన్‌ను దెబ్బతీస్తున్నావ్ అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రోల్ మోడల్ చేస్తా

- మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**హుస్నాబాద్ నియోజకవర్గంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. వీరితోపాటు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని 20 మున్సిపల్ వార్డుల్లో 50 లక్షల చొప్పున ప్రతి వార్డులలో పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈరోజు 3,4,5,10 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలిపారు. హుస్నాబాద్ లో రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు 45 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. బుడగ జంగాలకు కూడా ఇందిరమ్మ పేరు మీద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుడగ జంగాల కాలనీ వద్ద ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఆ చౌరస్తా ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. బుడగ జంగాల కాలని కి అవసరమైన రోడ్లు నిర్మిస్తామని అందుకు సంబంధించిన వాటి వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో గాంధీ , అంబేద్కర్ ,నాగరం , కరీంనగర్ చౌరస్తా ల అభివృద్ధికి 50 లక్షల చొప్పున కేటాయించుకున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు టెండర్ ఐపోయి సిద్ధంగా ఉందనీ హుస్నాబాద్ లో పూర్తైన భవనాలు ఏసిపి, ఆర్డీవో , మార్కెట్ , లైబ్రరీ , మున్సిపాలిటీ, కరీంనగర్ 4 లైన్ల రహదారి మొదటి దశకు 75 కోట్లకు కేటాయించడం జరిగిందనీ,150 పడకల ఆసుపత్రి , సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి , మహాసముద్రం గండి అభివృద్ధి , ఆర్టీవో ఆఫీస్ స్థలం సేకరించడం జరిగింది.. స్టేడియం పనులు ఇలా అన్నిటికీ ఒకేసారి ప్రారంభించుకోవడానికి



ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి ని తీసుకొచ్చి ఫౌండేషన్ వేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్‌లో వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి రాకుండా డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు పోతున్నామన్నారు.హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. వరి ధాన్యం కొనుగోలు ,పత్తి మార్కెట్ కేంద్రాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రియల్ అధికారులతో తో కలిసి చౌటపల్లి వద్ద స్థల పరిశీలన చేశామని దాని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి అందరి సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది . అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా సలహాలు సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు.తెలంగాణ ఒక రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచి లాగ కుల గణన సర్వే జరుగుతుందనీ ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ సర్వే ఎక్స్ రే మాదిరి సమాజం లో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి ఇంటికి స్టిక్కరింగ్ వేశారు. సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే కి ప్రజలంతా సహకరించాలని కోరారు.తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ఇస్తున్నామని ఎవరికైనా రాకపోతే అధికారులను సంప్రదించాలన్నారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు.వ్యవసాయానికి సంబంధించి 2 లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తైందనీ. 2 లక్షల పైన ఉన్న వారికి కుటుంబ నిర్ధారణ పూర్తైంది పైన డబ్బులు చెల్లిస్తే మిగిలినవి మాఫీ అవుతాయి త్వరలోనే దానికి సంబంధించిన విది విధానాలు వస్తాయన్నారు. హుస్నాబాద్ పట్టణంలో 2006 లో 8 రేషన్ షాపులు ఉంటే 2024 లో కూడా 8 ఉండడం దురదృష్టకరమన్నారు.ఎంత జనాభా కి ఎన్ని రేషన్ షాపులు ఉండాలని వివరాలు సేకరించాలనీ అధికారులను ఆదేశించారు.హుస్నాబాద్ పట్టణంలో కొత్త రేషన్ షాపులు తీసుకొచ్చి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మంచి సంకల్పంతో హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు, మున్సిపల్ కార్యాలయం, లైబ్రరీ బిల్డింగ్, పలు అభివృద్ధి పనులను హుస్నాబాద్ ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని మంత్రి కృషి చేస్తున్నారు . తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో పగడ్బందీగా చేపట్టామనీ తెలిపారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే ఎన్యూమారేటర్ అధికారులకు వివరాలు పూర్తిగా అందించాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 36 వేల ఇండ్లు ఉన్నాయనీ గ్రామలు, పట్టణాలలో సర్వే కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామనీ, నవంబర్ చివరి వరకు సర్వే పూర్తి చేస్తామని తెలిపినారు.

## తెలంగాణలో పలువురు డీఎస్పీల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఇక కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా ఉన్న బీ.రామానుజంను కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ఉన్న ఏ.కరుణాకర్‌ను అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు.అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా ఉన్న పీ.సదయ్యను బదిలీపై హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని డీజీపీ కోరారు. ప్రస్తుతం వనపర్తి డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న కే.క్రిష్ణ కిశోర్‌ను తొర్రూర్ (మహబుబాబాద్) ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు. ఇక తొర్రూర్ ఎస్‌డీపీవోగా ఉన్న వీ సురేశ్‌ను హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. నిర్మల్ డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న పీ.రవీందర్ రెడ్డిని ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా బదిలీ చేశారు. ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా ఉన్న డీ.ప్రసన్న కుమార్‌ను మెదక్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌పర్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు డీజీపీ ఉత్వర్వులు జారీ చేశారు. కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు.

## గాయ్...గాయ్ గత్తర చేస్తున్న రేవంత్

- ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న వాస్తు మార్పులపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రీన్ టెక్నాలజీ, ఫైర్ సేఫ్టీ నార్మ్స్ తో దేశానికే తలమానికమైన కొత్త సెక్రటేరియట్ నిర్మిస్తే వాస్తు పిచ్చని నాడు రేవంత్ రెడ్డి గాయ్ గాయ్ గత్తర గత్తర చేసిండు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా సెక్రటేరియట్‌కు పూటకో మార్పు చేస్తున్నాడని ఎద్దేవా చేశాడు. వాస్తు దోషం ఉందని ఒక్క గేట్ మార్పు చేయటానికి రూ.4 కోట్లు ఖర్చు పెడుతున్నారని ఇది కదా అసలు సిసలైన కాంగ్రెస్ మార్కు మార్పు అని ఎక్స్ వేదికగా స్పందించారు. ఇకనైనా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే పనులు చేపట్టాలని హితవు పలికారు.

# సర్వేలో దేశానికే ఐకాన్‌గా తెలంగాణ: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే దేశానికే ఐకాన్ గా నిలుస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం కాజీపేట చౌరస్తా కూడలి వద్ద సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే పై ఎన్యుమరేటర్ల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సర్వే చేపడుతుండగా ప్రజలందరూ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. సర్వే తో భవిష్యత్తులో ప్రజలకు ఎన్నో లాభాలు కలుగుతాయన్నారు. రాజకీయంగా ఆర్థికంగా.. ఇలా ఎన్నో విధాలుగా ఈ సర్వే దోహదపడుతుందన్నారు. మూడు రోజులపాటు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు స్టిక్కర్లను వేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ఎక్కడ కూడా విస్మరించకుండా సమగ్ర వివరాల కోసం ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వస్తారన్నారు. ఏ కుటుంబమైన ఎక్కడికైనా వెళ్లిన కూడా తిరిగి వచ్చి సర్వే వివరాలను నమోదు చేయించుకోవాల న్నారు. సర్వే పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. వారం రోజులుగా సర్వేపై విస్తృత ప్రచారాన్ని అధికార యంత్రాంగం నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ను రాష్ట్రంలో నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తో దేశంలోనే రాష్ట్రం ఐకాన్ గా ఉండాలని ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని అన్నారు. ఈ



సర్వే గురించి తన చుట్టుపక్కల వారికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం లో చేపట్టిన ఈ సర్వే దేశానికి దిక్సూచిగా మారబోతుందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో సగం గ్రామీణ ప్రాంతం తో పాటు మరో సగ భాగం పట్టణ ప్రాంతంగా మిళితమై ఉందని పేర్కొన్నారు. సర్వే చేపట్టేందుకు జిడబ్ల్యూఎంసి పరిధిలో 800 వరకు ఎన్యూమరేషన్ బ్లాకులు గా గుర్తించామని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాకు ల ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయుల తో పాటు ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లను ఎన్యుమరేటర్లుగా నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు సర్వే చేస్తుండగా పర్యవేక్షించేందుకు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వే అనేది రెండు భాగాలుగా జరుగుతుందన్నారు. మొదటి దశలో మూడు రోజులపాటు ప్రతి ఇంటికి స్టిక్కర్ ను అతికించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి స్టిక్కర్లు అతికించిన అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబం యొక్క సమగ్ర వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేస్తారని చెప్పారు . ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి స్టిక్కర్ను తప్పనిసరిగా అంటిస్తారని, వచ్చేవారం సర్వే కోసం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ కు సరైన వివరాలను ఆయా కుటుంబాల వారు తెలియజేయాలన్నారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ బుక్ లు ఉన్నట్లయితే సర్వే కు సంబంధించిన సమాచారాన్ని ఎన్యుమరేటర్ కు ఇవ్వడానికి సులువుగా ఉంటుందన్నారు.

సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సర్వేలో సరైన వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో సామాజిక ఆర్థిక సర్వే కు ప్రజలు సహకరించాలన్నారు. కాజీపేట వాటర్ ట్యాంక్ సమీపంలో సామాజిక ఆర్థిక సర్వే స్టిక్కర్లను ఎన్యూమరేటర్లు ఇంటింటికి అతికిస్తుండగా ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం: ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం మామునూరు ఎయిర్ పోర్ట్ ను సందర్శించిన ఎంపీ డా.కడియం కావ్య ఖిలా వరంగల్ మండలంలోని మామునూరు ఎయిర్ పోర్ట్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్, కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలసి సందర్శించారు. ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గుంటూరుపల్లి, గాడిపల్లి పరిధిలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం, భూసేకరణ లో భాగంగా భూములు కోల్పోయే రైతులతో ఏర్పటు చేసిన సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. మామునూర్ ఎయిర్ పోర్ట్ కు పునర్వైభవం తీసుకు రావడం కోసం, ఎయిర్ పోర్ట్ ని తిరిగి ప్రారంభించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమైనట్లుగా ఎంపీ వ్యాఖ్యానించారు. జిఎంఆర్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ వరంగల్ విమానాశ్రయం నిర్మాణానికి అంగీకరించిందని పేర్కొన్నారు. భూసేకరణం అనంతరం పనులు వేగవంతమవుతాయాని స్పష్టం చేశారు. రైతుల విజ్ఞప్తులను పరిశీలించి అమలు చేస్తామన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట ప్రతినిది, 07(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురంలో బుధరావుపేట గ్రామానికీ చెందిన బత్తిని శ్రీనివాస్– హేమలత దంపతుల పుత్రిక శ్రీవల్లీ ఆదిత్యల నూతన వస్త్రఫలపుష్పములతో ఒడినింపుట వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ సుభాన్ బి మౌలానా గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్ కే యాక్ట్ పాష మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నేలమారి నాగరాజు సొసైటీ డైరెక్టర్ బత్తిని భాగ్యలక్ష్మి నర్సయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తిని శాంతి కుమార్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పసునూరి వెంకన్న వాట్ మాజీ వార్డ్ నెంబర్లు సోమరుపు మన్నెమ్మ రవి జమాల్ బొల్లం వీరస్వామి చెడిపాక వెంకన్న సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిశోర్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఏఎల్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్




**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 30, డిసెంబర్ 1 తేదీల్లో హనుమకొండ జిల్లా హరిత హెూటల్ లో జరిగే ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ రాష్ట్ర రెండవ మహా మహాసభల లోగో, వాల్ పోస్టర్ ను గురువారం హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ హల్ లో ఐ.ఏ.ఎల్ జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుస్సా జనార్ధన్ మాట్లాడుతూ.. ఈ మహాసభలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక, మాజీ యాక్టింగ్ చీఫ్ జస్టిస్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్, జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహా సభలను న్యాయవాదులందరు హాజరై విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఐఏఎల్ జిల్లా కార్యదర్శి భీమనాథ్ శ్రీనివాస్, బిల్లా, మేరుగు సుభాష్, ప్రభాకర్, కొత్తపేలి చిరంజీవి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఏటిడిఓ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



**బయ్యారం, నవంబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు గురువారం గిరిజన సంక్షేమ సహాయ అధికారి రాగిణి భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9,10 వతరగతి విద్యార్థులతో మెను విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీచింగ్ స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం, వంద శాతం ఉత్తీర్ణత సాదించే దిశగా ఉపాద్యాయులు పని చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో పిఎమ్ హెచ్ బాలుర,బాలికల వసతి గృహాలను తనిఖీ చేసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఫిజికల్ డైరెక్టర్ లాలు,టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## "తోట లింగం" కుటుంబ సభ్యులకు పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు...



**వేములవాడ, నవంబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు "తోట లింగం" ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ కో– ఆప్షన్ సభ్యులు ఎం.డి రఫీక్, మాజీ ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, తోట శాంతకర్, మద్ద కిషన్ రెడ్డి, తీగల మధు, సైదు గంగ నర్సయ్య,తోట ప్రకాష్, తోట రాజేశం, జలంధర్ గౌడ్, తోట ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని కళాభారతిలో పనులను పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్ టౌన్, నవంబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలోని కళాభారతిలో చేపడుతున్న మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కళాభారతిలో రూ.11 లక్షలతో స్టేజ్ వాల్, సౌండ్ ప్రూఫ్ ఎకోస్టిక్, రూఫ్ షీట్స్, డ్రెస్సింగ్ రూమ్, సీలింగ్, కుర్చీల మరమ్మతులు, ఎలక్ట్రికల్ వర్క్స్, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నారు. పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 12లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఇంటింటి సమగ్ర సర్వే తనిఖీ: జడ్పీ సిఈఓ రాంరెడ్డి

**- మండల ప్రత్యేక అధికారిని సౌజన్య, ఎంపీడీఓ భారతి**

**నర్సంపేట, నవంబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం సామజిక ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ సర్వే లో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఖానాపూరం మండలంలోని ఖానాపూరం బుదరావుపేట గ్రామాలలో గురువారం రోజు సమగ్ర సర్వేలో భాగంగా జడ్పీ సిఈఓ రామ్ రెడ్డి మండల ప్రత్యేక అధికారిని సౌజన్య, ఎంపీడీఓ భారతి పలు గ్రామాలలో సంబందించిన అధికారుల తో ఇంటిఇంటికి వెళ్లి స్టికర్ వేయడం జరిగింది. ఖానాపూరంలో 580 ఇళ్లలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సుప్రజతో కలిసి స్టికర్ వేయడం జరిగింది. అలాగే బుదారావు పేట గ్రామంలో ఇంటి ఇంటికి 1180 దాక స్టికర్ వేయడం జరిగింది అని పంచాయతీ కార్యదర్శి రజిత తెలిపారు.



# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

● ప్రజల ప్రాణాలతో చెలగాటం

● పట్టించుకోని అధికారులు




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబల్ రోడ్డు పనులు మొదలుపెట్టి చాలా రోజులు గడుస్తున్న పనులు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. రోడ్లపై ఇసుక కంకర తేలి ఉండడంతో దుమ్ము ధూళితో మండల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. సాయంత్ర వేళలో ముందు వెళ్లే భారీ వాహనాలతో దుమ్ము చెలరేగి వెనుక వచ్చే వాహనదారులకు రోడ్డు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా మట్టి పోపియడం, రోడ్డుపై దుమ్ము లేవకుండా కనీసం నీరు కూడా పట్టడం లేదని స్థానికుడు లింగంపల్లి హరీష్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్తానని తెలిపాడు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ



**రామడుగు,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జి సుశాంత్ ఈ శశివర్ధన్ ఎనిమిదవ తరగతి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనారు ఇటీవల ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. 8 9 10 వ తేదీలలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(పీసీడబ్ల్యూ న్యూస్):** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ అన్నారు. గన్నేరువరం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన కల్పించుట కొరకు జాతీయ న్యాయ సేవాదికారి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం ను ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ వాహనాలు చట్టం, మొబైల్ ఫోన్ వినియోగంతో జరిగే అనర్థాలను మరియు క్రమశిక్షణ ప్రాముఖ్యత ను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేష్ ప్యానల్ అడ్వకేట్ సదానందం, పిఎల్వి కె.అంజయ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకార వృత్తిని కాపాడుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలి

● తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు ముత్తోజు శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లోఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న బంగారం ధర, పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న కార్పొరేట్ జువెల్లరీలతో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న స్వర్ణకారులకు పనులు సన్నగిల్లడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉండడానికి ఇల్లులేక, పిల్లలను చదవించలేక, పూటగడవక, మానసికంగా కృంగిపోతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో దాదాపు 200 మంది వరకు స్వర్ణకారులు బలవన్మరణాలకు పాల్పడ్డారని తెలిపారు. త్వరలో మావృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. అలాగే జరిగితే మరెందరో స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసిన విధంగా తెలంగాణాలో కూడా స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు. చేసి నిధులు మంజూరు చేసి స్వర్ణకార వృత్తిని కాపాడగలరని కోరారు. కనీసం పెళ్లికి వినియోగించే పుస్తె, మట్టెలయిన స్వర్ణకారుల వద్ద చేయించుకునేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని కోరుతున్నాం. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు 5 వేల పింఛన్, ఇల్లు లేని వారికి పక్కా ఇండ్లు, సబ్సిడీ రుణాలు అందించి మమ్ములను ఆదుకోగలరని కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కట్ట జగన్, పట్టణ అధ్యక్షులు రావుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కదార్ల చంద్రశేఖర్, వెగ్గలం రామకృష్ణ, రాష్ట్ర నాయకులు కట్ట రాజబ్రహ్మం, ముత్తోజు మహేశ్, జిల్లా కోషాదికారి కదార్ల శ్రీనివాస్ జిల్లా, పట్టణ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ట్రాక్టర్ యాజమానుల దినోత్సవం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాతిమ్మాపూర్ మండల కేంద్రంలో నిన్న ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యాజమానుల దినోత్సవం సందర్భముగా సంఘ భవనం నుండి మర్రి చెట్టు, ఆటోల అడ్డ,రచ్చ బండ, వాటర్ ప్లాంట్ బొడ్డురాయి, మీదుగా ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో కేక్ కట్ చేయడం జరిగింది,.. అనంతరం గుడుదుబ్బా, సుభాష్ నగర్, ఎంపిడిఓ,పోలీసు స్టేషన్, సబ్ రిజిస్ట్రార్ ముందు తిమ్మాపూర్ స్టేజ్ నుండి జోగయ్య పల్లి మీదుగా సంఘ భవనం వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్వీట్లు పంచిపెట్టారు... ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పోతుగంటి వీరేందర్,,గౌరవ అధ్యక్షులు వెల్పుల మల్లయ్య,,మాజీ అధ్యక్షులు మాతంగి శంకర్,,తక్కిటి శ్రీనివాస్ రెడ్డి,,మాధన వీరన్న,, చిలుకూరి కుమార్,,నగునూరి శ్రీనివాస్,,దొనపాటి కోమాల్ రెడ్డి, ఇట్నేని కనుకయ్య,వెల్పుల రవిందర్,,పైడిపెల్లి అయిలయ్య,, వావిలాల అంజిరెడ్డి,,వెల్పుల శ్రీనివాస్, వెల్పుల అనిల్,,న్యాలం అంజయ్య,, ఆర్.రాంరెడ్డి,,వడ్లకొండ రామకృష్ణ,,చెప్యాల శ్రీనివాస్,,దుండే రాములు, లెంకల మహేష్,,గోపగోని బాబు,,కసాడి సంపత్ ,,దుండే రవిందర్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు



**చిట్యాల, నవంబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో స్టూడెంట్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పాఠశాలలో ఎంట్రీ అయిన సందర్భంగా భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేయడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన అంబేద్కర్ చౌరస్తా లోని విగ్రహానికి పూలమాల వేసి AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అనంతరం మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ నవంబర్ 7,-1900 వ సంవత్సరంలో మహారాష్ట్ర లోని sataraలో ప్రతాప్ సింగ్ హైస్కూల్ లో ఎంట్రీ జరిగిందన్నారు. ఈ పాఠశాల నుండి విద్యను పట్టుదలతో ప్రారంభించి ఉన్నంత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించి దాని ద్వారా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహానీయుడన్నారు. విద్యార్థిని విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ , మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి, నాయకులు పుల్యాల సురేష్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ సివి రామన్ జయంతి వేడుకలు..



**చిట్యాల, నవంబర్ 7(పిసిడబ్లు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల/ కళాశాలలో సివి రామన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి సివి రామన్ గొప్పతనాన్ని కొనియాడారు సర్ సివి రామన్ పూర్తి పేరు డాక్టర్ చంద్రశేఖర్ వెంకటరమన్ ఈయన చిన్నతనం నుండే సైన్స్ పట్ల ఆకర్షితుడయ్యాడని సైన్స్ నా మతం జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన గని అని అన్నారు కేవలం 200 రూపాయల సైన్స్ పరికరాలతో కాంతి రంగు ఎలా మారుతుంది ఎందుకు మారుతుంది అనే విషయాలను తెలియజేశారు సైన్స్ పట్ల ఆయన చేసిన సేవలు గాను 1924లో రాయల్ సొసైటీ పిల్లోషిప్, 1929లో బ్రిటిష్మహా రాణి నుండి నైట్ ఫుడ్ సర్ ,1954లో భారతరత్న, పురస్కారాలు అందుకున్న మహా మేధావి అని తెలియజేశారు సర్ సివి రామన్ రాసిన గ్రంథాలు కాంతి వివర్తనం , ఆకాస్టిక్ నాద తరంగశాస్త్రం, మొదలగు గొప్పనైన రచనలు కూడా చేశారు మీరు కూడా గొప్పనైన మేధావులుగా ఎదగాలని మన గ్రామ మండల జిల్లా రాష్ట్ర దేశ అభివృద్ధి పథంలో మీ సేవలు ఉండాలని రాబోయే తరాలకు మీరు వారదలుగా ఎదగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రవీందర్ , వెంకటేశ్వర్లు ధనలక్ష్మి సమీరా, వాణి, శివ,రాజు, ఆయేషా, జోష్ణ దేవి, శ బిరుద్దీన్ ఎండి కలీం పాషా శ్రీకాంత్ ,రామస్వామి, భాస్కర్,లు పాల్గొన్నారు

# చీమలకుంటపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా జంగిటి ప్రకాష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాగన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లిలో మున్నూరు కాపు సంఘం గ్రామశాఖ కార్యవర్గాన్ని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గంప వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి పురం శెట్టి బాలయ్య హాజరయ్యారు. అధ్యక్షునిగా జంగిటి ప్రకాష్, గౌరవ అధ్యక్షులుగా దానవీని లక్ష్మయ్య, సలహాదారులుగా గాదె కనకయ్య, దానవీని ప్రతాప్,,ఉపాధ్యక్షులుగా బుడుగు మల్లయ్య, గాద వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా. దానబోయిన ప్రవీణ్, కార్యదర్శిగా గాదె రాజు, సహాయ కార్యదర్శులుగా దాన బోయిన అంజయ్య, సుంకరి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా అప్పల తిరుపతి, గాది అంతయ్య, గాదె నర్సయ్య, సుంకరి బాలయ్య, జంగిటి కనకయ్య, సుంకరి నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో చీమలకుంటపల్లె మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో దగాపడ్డ ఉద్యమకారులు...

● మహా పాదయాత్ర పోస్టర్ అవిష్కరణలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**అల్గునూర్, నవంబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేయగా, రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వారి త్యాగాలను గుర్తించి గౌరవిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27, 28, తేదీల్లో కరీంనగర్ లోని అమరవీరుల స్థూపం నుంచి వేములవాడ మహాదేవుని ఆలయం వరకు నిర్వహించతలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ ను ఆయన గురువారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం తన రాజకీయ అవసరాల కోసం వాడుకొని వదిలేసిందని విమర్శించారు. అన్ని విధాలుగా ఉద్యమకారులను దగా చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి సముచితరీతిలో గౌరవిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూ.చ తప్పకుండా నెరవేరుస్తుందని, భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మంచి సంకల్పంతో నిర్వహించతలపెట్టిన ఈ పాదయాత్రను విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, కంజర్ల రేణుక, భార్గవి , ఫోరం మండలాల అధ్యక్షులు దేవునూరి అంకూస్, గోశెట్టి సంజీవ్, బట్టి చంద్రమౌళి, భూమ సదానందం, కే విద్యాసాగర్, తాటిపల్లి శంకర్, నాయకులు మామిడి మొగిలి, చొప్పరి సుధాకర్, తార, మామిడి వెంకటి పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం అప్రజస్వామికం: మాడుగుల రాములు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇథనాల్ కంపనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ప్రజాస్వామిక ఉద్యమానికి అండగా నిలిచినందుకు, (టీ పి టీ ఎఫ్) నిర్మల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ను సస్పెండ్ చేయడం అప్రజస్వామికం,అన్యాయం, దుర్మార్గం. దీనిని కరీంనగర్ జిల్లా టిపిటిఎఫ్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కూడా ఉందనే సంగతి మర్చిపోకూడదు. పునరుద్ధరణ అంటే ఇదేనా? వెంటనే విజయ్ కుమార్ సస్పెండ్ ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని ప్రజా ఉద్యమాలను గౌరవించాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలి. విద్యావంతులు మేధావులు, ప్రజాస్వామిక వాదులు అందరూ ఈ చర్యను ఖండించాలని కోరనైనది.

# నిరుపేదలకు పౌష్టికాహారం అందించడమే ఆహార భద్రత కమీషన్ లక్ష్యం

● రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(పీసీడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలకు పౌష్టికాహారం అందించడమే ఆహార భద్రత కమీషన్ లక్ష్యం అని రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి గ్రామాల్లో రేషన్ షాపులు, అంగన్వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను, ఆయన ఫుడ్ కమీషన్ సభ్యురాలు భారతి మరియు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గునుకుల కొండాపూర్ గ్రామంలో రేషన్ షాపు నిర్వహణ సరిగా లేదని, జంగపల్లి అంగన్వాడీ కేంద్రంలో స్టాక్ వివరాలు, జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితిని , బోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రతి పౌరునికి పౌష్టికాహారం అందడం అని దీని కోసం అధికారులు సమిష్టి కృషి చేయాలని, సూచించారు. పౌష్టికాహారం అందించడానికి ఆహార భద్రత కమీషన్ ఏర్పాటు చేశారని, అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పౌష్టికాహారం లోపంతో ఉండకూడదని, బాల్యం లో సరైన ఆహారం తీసుకుంటేనే రాబోయే తరాలకు గట్టి పునాది వేసిన వాళ్లు అవుతారని అన్నారు. రక్త హీనత ను అధికమించాలని, సూచించారు. మండలంలో తమ దృష్టికి వచ్చిన అంశాలను జిల్లా కేంద్రంలో జరిగే రివ్యూ మీటింగ్ లో ప్రస్తావించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పౌష్టికాహారం అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఆహార భద్రత కమీషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, డీఈవో జనార్ధన్ రావు, డీఎస్ ఓ నరసింహారావు, డీఎం రజనీకాంత్, డీ ఆర్డీవో శ్రీదర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత, తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంఈఓ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంపై సోషల్ మీడియాలో స్వీయ పరిశోధనలు చేయొద్దు

- ప్రతి అంశాన్ని నివృత్తి చేసుకునేందుకు ఇస్లామీయ ధార్మిక పండితులను, ఉలేమాలను సంప్రదించాలి
- ఇస్లాం వ్యతిరేక శక్తులు ముస్లింల ముసుగులో ఇస్లాంపై దుష్ప్రచారాన్ని చేస్తున్నాయి
- ఇలాంటి వారి మాయలో పడొద్దు.. ముస్లింలారా తమ ఈమాన్ ను కాపాడుకోండి
- మాలేగావ్‌కు చెందిన మౌలాన ఉవేజ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం



**కరీంనగర్, నవంబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** సోషల్ మీడియాలో ఇస్లాం ధర్మంపై వ్యతిరేక ధోరణితో కూడిన పలు అంశాలు, ముస్లింల ముసుగులో ఇస్లాం వ్యతిరేక శక్తులు నిర్వహించే, అసత్య ప్రచారాలపై, ముస్లింలు ముఖ్యంగా మహిళలు, యువకులు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో ఇస్లాంకు అనుకూలంగా వచ్చే ప్రతి అంశం, నిజమా లేక అబద్ధమా అనే అంశాన్ని, స్థానికంగా ఉండే ఇస్లామిక్ స్కాలర్స్ ఇస్లామీయ ధార్మిక పండితులు లేదా ఉలేమాలతో సంప్రదించిన తర్వాతనే నిర్ధారించుకొని అమలు చేయాలని గూగుల్ లో ఫేస్బుక్ యూట్యూబ్ ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో ఇస్లాంపై సొంతంగా స్వీయ పరిశోధన చేసి తమంతట తాముగా చూసింది విన్నది సరైనదేనని నిర్ధారించుకుంటే ముస్లింలు ఇమాన్ విశ్వాసం నుంచి వైదొలిగే ప్రమాదం నెలకొందని మహారాష్ట్రలోని మాలేగావ్ పట్టణానికి చెందిన ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు ముఫ్తి ఉవేజ్ ఖాన్ స్పష్టం చేశారు. నగరంలోని కారఖానగడ్డ హుస్సేనీపురలోని మదర్సా ఇస్లాహిల్ బనాత్ లో మజ్లీస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ అధ్యక్షతన, ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఇమాంలు, నగర ఇస్లామీయ ధార్మిక పండితులు, ఉలేమాలతో ఆధ్యాత్మిక సమ్మేళనం ఈ నెల6 బుధవారం రోజున జరిగింది. ఈ సందర్భంగా ముఫ్తి ఉవేజ్ ఖాన్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో సొంతంగా ఇస్లాం పై పరిశోధనలు చేసి కొంతమంది ఇస్లాంకు సంబంధం లేని వ్యక్తులు, ముస్లింల ముసుగులో ఇస్లాంకు అనుకూలంగా ఆకర్షనీయమైన ప్రసంగాలు మాట్లాడి, వారి ప్రసంగాలకు ముస్లిం యువతను లోబర్చుకొని, వారిని ఇస్లాం నుంచి, ఈమాన్ విశ్వాసం నుంచి వైదొలిగే విధంగా ప్రేరేపిస్తున్నారని, ఇది ముస్లింలకు అత్యంత ప్రమాదకరమైన అంశంగా పరిగణించారు. సోషల్ మీడియా వాడకం పట్ల, స్మార్ట్ ఫోన్ వినియోగం పట్ల తల్లిదండ్రులు యువకులపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇస్లాంకు వ్యతిరేకమైన దుస్థితి నెలకొందని, దీంతో ముస్లింలకు లాభం కంటే ఎక్కువ నష్టమే జరుగుతుందని, ప్రతి ఒక్క ముస్లిం గ్రహించాలన్నారు. ఇలాంటి ఇస్లాం వ్యతిరేక అంశాలతో ముస్లిం కుటుంబాలు చిన్నాభిన్నమై, మానవ సంబంధాలు మంటలో కలిసి, భవిష్యత్తు తరాలు ఇస్లాంకు దూరమైపోయే విధంగా కృత్రిమ ఇబ్బందులను సృష్టిస్తున్నారని వివరించారు. సోషల్ మీడియా వాడకం పట్ల స్మార్ట్ ఫోన్ వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తతో, అప్రమత్తంగా ఉండాలని, ఇస్లాంకు సంబంధించిన ఏదైనా అంశం తెర మీదికి వచ్చినప్పుడు స్థానిక మస్జిదుల ఇమామ్లను లేదా ఉలేమాలను సంప్రదించాలని సూచించారు. లేనిపక్షంలో సోషల్ మీడియాలో వస్తున్న ఆకర్షనీయమైన ప్రసంగాలకు లోనై వారిని గుడ్డిగా నమ్మి ఇస్లాం నుండి వైదొలగే అంశాలకు గురి కావద్దని పిలుపునిచ్చారు. అలామతే ఖయామత్..జుహూరే మెహ్ది, నూజూలే ఈసా, ఖురూజె దజ్జాల్, కబ్ కౌన్, కహా అనే అంశాలపై ఆధ్యాత్మిక ప్రసంగం ముఫ్తి ఉవేజ్ ఖాన్ కొనసాగింది. ఈకార్యక్రమంలో మజ్లీస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ సేవకులు మహమ్మద్ కలీం షరీఫ్, హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, ముఖరం, హఫీజ్ అబ్దుల్ రాఫె, హఫీజ్ తౌహీద్, హఫీజ్ ఫరీదిద్దిన్, హఫీజ్ అబ్దుల్ హమీద్, మౌల్వీ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం తొర్రూరులో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రామచంద్రు నాయక్, మురళీ నాయక్, DCC ప్రెసిడెంట్ భరత్ చందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమితులైన తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా నియమితులైన భట్టు నాయక్, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. గతం కంటే మెరుగ్గా రైతులు, పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో పాటు పడతామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్లను ఋణ మాఫీ చేశామన్నారు. 2 లక్షల పైన రుణాలు తీసుకున్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు కొత్త అప్పులు వస్తాయని అన్నారు. మార్కెట్ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి మార్కెట్ యార్డును నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. కులగణనతో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. కులగణన అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధి ఎమ్మెల్యే రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు



**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ శాసనసభ సభ్యులు మురళి నాయక్,సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి వైపే నిరంతరం ఆలోచన చేస్తుందని అన్నారు. ప్రజలు ఎవరు భయానికి గురి కావద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఎవరు కూడా నిరాశ నిస్రులకు లోను కావద్దని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సుమారుగా 7251 కోట్లకు పైన అప్పులు చేసిందని తెలియజేశారు. అప్పులకు వడ్డీలు కడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు ఒక్కొక్కటిగా అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేసిందని అన్నారు. పూర్తి రుణమాఫీని ఇంకా ఒకటి రెండు నెలలోపు పూర్తి చేయడమే కాకుండా మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలను మోసం చేసిందని వారు ఎద్దేవా చేశారు. అలాంటి వారికి ప్రజలే మంచి గుణపాటాన్ని నేర్పించారని,ఎవరు చేసిన తప్పులకు వారే బాధ్యులవుతారని అన్నారు.రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్ లను ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందని అన్నారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 గృహాలను ఇస్తుందని అన్నారు. ఈ గృహాలను మొదటగా నిరుపేదలైన వారికి ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వం కనీసం పేదవారికి రేషన్ కార్డు ఇవ్వాలనే ఆలోచన మర్చిపోయారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి ఆ తరువాత ప్రతి ఒక్క ఇంటికి స్మార్ట్ కార్డ్ రూపంలో ఉన్న రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు. ఈ రేషన్ కార్డులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బట్టు నాయక్, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశశిని రెడ్డి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య, డోర్నకల్ శాసనసభ సభ్యులు రామచంద్ర నాయక్, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా కబడ్డీ అసోసియేషన్



**మొగుళ్ళపల్లి, నవంబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావును గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ తక్కల్లపల్లి రాజు నేతృత్వంలో. కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ పండుగ శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు కలిసి, పుష్పగుచ్ఛం అందించి. కబడ్డీ క్రీడా సమస్యలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. కబడ్డీ క్రీడకు సంబంధించిన సమస్యలను గుర్తించి. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని. కబడ్డీ క్రీడ అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

## భౌతిక శాస్త్ర పితామహుడు సివి రామన్ జయంతి వేడుకల



**చిట్యాల, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయహై స్కూల్లో సివి రామన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ హఫీజ్ మాట్లాడుతూ సివి రామన్ 1928 సంవత్సరంలో రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు 1930లో నోబెల్ బహుమతి అందుకున్న మొదటి ఆసియా ఖండానికి చెందిన వ్యక్తి మరియు 1954లో భారతరత్న 1957లో రష్యా లెనిన్ శాంతి బహుమతిని అందుకున్నాడు సివి రామన్ చిన్నతనంలో పాఠశాలలో చదువులో చురుకుగా ఉండేవాడు ఉపాధ్యాయులను గౌరవించేవాడు అందుకే విద్యార్థులు సివి రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భారతదేశానికి సమాజానికి సేవ చేసే బావి భారత పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నాను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాల సంఘంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విలీనం చేయనివ్వం

- వివేక్ వెంకట స్వామి బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- నేతకాని సంఘం నాయకుల డిమాండ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్07(పీసీడబ్ల్యూ న్యూస్):** నేతకాని కులాన్ని కించపరిచే విధంగా మాలనేతకని గా మార్పు చేయడానికి చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ చేసిన వాక్యాలను ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ ఆదేశాలు మేరకు .. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ స్టేజ్ వద్ద మండల నేతకాని సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు వివేక్ వెంకటస్వామికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ కులాన్ని.. మాల కులసంఘంలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నేతకాని సంఘానికి క్షమాపణలు చెప్పాలని.. లేదంటే వివేక్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. తమ కులాన్ని నేతకాని కులంగానే ఉంచాలన్నారు. నేతకాని సంఘం మండల అధ్యక్షులు దుర్గం అశోక్ నేత, జాడి బాల్ రెడ్డి, మచ్చ భూపతి, దుర్గం మధునయ్య, గోదరి చిట్టి బాబు, కామెర ప్రభాకర్, గోదరి తిరుపతి, దుర్గం సంపత్, జాడి సంజయ్ కుమార్, రాజమల్లు, పాములగారి రాజ్ కుమార్, దుర్గం ఓదయ్య , లక్ష్మణ్ నేత, శివ, అక్కపల్లి రాములు తదితరులు ఉన్నారు.

# దళిత బంధు పేరిట దగా చేసిన బీఆర్ఎస్...

● దళితులకు అన్యాయం చేసిన మోసగాళ్ళు హరీష్ రావు కౌశిక్ రెడ్డి ● దళిత బంధు నిధులు దారి మళ్లించింది వాస్తవం కాదా ● ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డికి తెలిసే అంతా జరిగింది ● దళిత బంధు పథకాన్ని పాకెట్ మనీ లా వాడుకున్న బీఆర్ఎస్ నాయకులు ● ఎమ్మెల్సీగా అధికార పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు టెంట్ వేసుకొని సమస్య పరిష్కరించలేదు ● మతి భ్రమించి మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి బతుకంతా వివాదాలే

● టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్



**హుజురాబాద్, నవంబర్ 07 (పిసిడబ్ల్యు న్యూస్):** దళిత బంధు పేరిట దగా చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ నాయకులే అని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు నిధులు ఫ్రీజింగ్ చేసి ఆ నిధులను దారి మళ్లించింది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఈ విషయం అప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డికి తెలుసని దానిని కప్పిపుచ్చి ఎన్నికలలో లబ్ధి పొందేందుకు తనను గెలిపిస్తేనే రెండో విడత వస్తుంది అని మభ్యపెట్టి ఓట్లు దండుకున్నాడు తీరా గెలిచాక ముఖం చాటేసి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న సమస్యలను గాలికి వదిలేసి కెసిఆర్ కేటీఆర్ మెప్పు పొందేందుకు పూటకో మాట మాట్లాడుతూ అవాకులు చెవాకులు పేలుతూ నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ పబ్బం గడుపుకుంటున్నాడు అన్నారు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు దళిత బంధు పేరిట భారీ కుంభకోణం చేశారని ఎవరెవరు ఎంత దోచుకున్నారో పక్కా ఆధారాలతో బయటపెడతాం అన్నారు ఈ విషయం పై విచారణ జరిపించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని దళితుల పొట్ట కొట్టి డబ్బులు దండుకున్న ప్రతి ఒక్క నాయకుడి బండారం బయట పెడతాం అన్నారు దళిత బంధు పేరిట రాజకీయాలు చేస్తుంది నువ్వు ఎమ్మెల్సీగా అధికార పార్టీలో ఉన్న నువ్వు అప్పుడు ఎందుకు టెంట్ వేసుకొని సమస్య పరిష్కరించలేదు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదని హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి వొడితల ప్రణవ్ విశేష కృషి చేస్తున్నారు అది జీర్ణించుకోలేక కేసీఆర్ కేటీఆర్ కు బానిసగా మారి నోటికి వచ్చినట్టు కౌశిక్ రెడ్డి మొరుగుతున్నాడు అని మండి పడ్డారు దళిత బంధు విషయం పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తప్పకుండా దళితులకు న్యాయం చేస్తుంది పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది ఎవరు అయోమయానికి గురి కావద్దని విజ్ఞప్తి చేశారు.

# వర్ధన్నపేటలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, శాసనసభ్యులు నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి శంకుస్థాపనల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని, ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. వర్ధన్నపెటతో తనకు అనుబంధం ఉందని, తమ తాత గారిది ఇక్కడే కంటెపాలెం అని, తాను వైద్యురాలిగా ఆరు సంవత్సరాలు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెల్లగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలో ఇక్కడి ప్రజలకు 24 గంటల మెరుగైన వైద్య సేవలతో పాటు ఇతర సమస్యలన్ని పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. తెలంగాణను రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచిలా రాష్ట్రానికి ఒక ప్రణాళికలో కుల గణన సర్వే జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఎన్యుమరేటర్ లకు విధిగా సమాచారం ఇవ్వాలని కోరారు. అనారోగ్యానికి ఎక్స్ రే ఎలాగో సమాజానికి సర్వే కూడా అంతే ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతిని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన భాధ్యత, మొక్కలు నాటి పర్యావరణం కాపాడుదాం: ఎమ్మార్వో ఇప్ప నరేందర్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నేరువరం మండల తాసిల్దార్ ఇప్ప నరేందర్ పాల్గొని తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు.వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లితండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్, బాబు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మొక్కలు నాటిన ఎమ్మార్వో ఇప్ప నరేందర్కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నేరువరం మండల తాసిల్దార్ ఇప్ప నరేందర్ పాల్గొని తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లితండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్, బాబు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" ముఖ్యఅతిథిగా గన్నేరువరం మండల తాసిల్దార్ ఇప్ప నరేందర్ పాల్గొని తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లితండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్, బాబు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు రెండోవిడత నిధుల జాప్యంపై బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై ధర్మ సమాజ్ పార్టీ తీవ్ర హెచ్చరిక ...

● వారంలోగా దళితబంధు నిధులు ఖాతాదారుల పాస్ బుక్ లో వేయాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్.. ● లేనియెడల ధర్మ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో రిలే నిరాహారదీక్షలు,ఆమరణ నిరాహారదీక్షలు చేస్తాం



**జమ్మికుంట, నవంబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం హుజరాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళిత బంధు కార్యక్రమం హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు రెండో విడత నిధులు చేయకుండా మధ్యలోనే అసంపూర్తిగా ఉంచడంపై ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత నిధుల జాప్యం పై బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా మండిపడ్డారు ఎన్నికల సమయంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నిక గెలవడం కోసం తన స్వార్థ రాజకీయాల కోసం దళిత బంధు రెండో విడత నిధులను ఆపింది పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు మళ్ళీ తనే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న దళిత కుటుంబాలకు అండగా ఉంటానని, అవసరమైతే దళితుల కోసం తల నరుకుంటా అని మాట్లాడడం సిగ్గుచేటు నిజంగా నీకు దళితులపై చిత్తశుద్ధి ఉంటే నువ్వు రాజీనామా చేసి 50 వేల దళిత ఓట్లు ఉన్నటువంటి ఈ నియోజకవర్గంలో దళితున్ని MLA చేసే దమ్ముందా అని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ మీ పార్టీ అధికారంలో ఉంది కదా క్లోజ్ చేసినా అకౌంట్లోను ఓపెన్ చేసి నేరుగా మీరే చెక్కు రూపంలో ఇవ్వచ్చు కదా కానీ మీరు ఆ పని ఎందుకు చేయడం లేదు అంటే మీరు కూడా దళితుల పట్ల పక్షపాతిగా నిరూపించుకున్నారు దళిత బంధు రెండో విడత నిధులు వారంలోగా మంజూరు చేయని యెడల "ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారధర్ మహారాజు ఆదేశాల మేరకు హుజరాబాద్ నియోజకవర్గం లో అనగారిన వర్గాల ప్రజల కోసం రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరహార దీక్షలు చేస్తామని తెలిపారు... అలాగే మాతోపాటు మా దళిత సంఘాల నాయకులను, అంబేద్కర్ వాదులను కలుపుకొని హుజరాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు రెండో విడత నిధుల బాధితులకు న్యాయం జరిగేదాక ఈ పోరాటం ఆపమని పేర్కొన్నారు. జమ్మికుంట మండల అధ్యక్షులు రవితేజ సందీప్, రాకేష్, సదానందం, లక్ష్మణ్, ప్రశాంత్, ప్రేమ్ సాగర్, శివాజీ, అభిలాష్, కుమార్, రవి కిరణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం

● ఇరిగేషన్, రెవెన్యూ, ఎగ్జిక్యూటివ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 7 (పీసీడబ్ల్యూ న్యూస్):** వచ్చే రబీసీజన్ లో చివరి ఆయకట్టు వరకు సాగు మీరు అందించడమే లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. గురువారం జనగామ జిల్లా, ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని కాలువలు పూర్తయినంతవరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. అశ్వరావు పల్లి రిజర్వాయర్ మెయిన్ కెనాల్, స్టేషన్ ఘనపూర్ నుండి నవాబుపేట వెళ్లే మెయిన్ కెనాల్ వరకు, డిస్ట్రిబ్యూటరీస్ లో ఉన్న పూడికతీత పనులను, నవాబుపేట రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు పనులు, గండి రామారాం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, ప్యాకేజీ6 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రిజర్వాయర్ వద్ద జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులు, కాలువల బలోపేతం, మరమ్మతు పనులను 15 రోజుల్లో పూర్తిచేయాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. డిసెంబర్ నెలలో అన్ని రిజర్వాయర్ల కింద ఉన్న చెరువులను నింపే కార్యక్రమం చేపట్టాలన్నారు. జనవరి మొదటి వారంలో అన్ని పంటలకు సాగునీరు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేకాకుండా ఈ నెల చివరలోపు ధర్మసాగర్, ఆర్ఎస్ ఘనపూర్, అశ్వరావుపల్లి, నవాబుపేట గండిరామారం మొదలగు రిజర్వాయర్లలో వాటి సామర్థ్యం మేరకు దేవాదుల నుండి నీటిని ఎత్తిపోసి పూర్తిస్థాయిలో నింపాలన్నారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 7,(పిసిడబ్ల్యూ న్యూస్):** మూడు గంటల వ్యవధిలో 600 గణిత ఫార్ములాలను ఏకకాలంలో పఠించడం ద్వారా శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు రికార్డు సృష్టించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల వరంగల్ ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధుల పర్యవేక్షణలో బుధవారం హైదరాబాద్ మియాపూర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఇందులో 20 రాష్ట్రాలకు చెందిన సుమారు పది వేల మంది విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా భాగస్వాములయ్యారని ఆయన వివరించారు. 2018 లో దేశాల మ్యాపులు, భౌగోళిక అవగాహనలోబీ 2023లో 100 నిమిషాల్లో 1-100 వరకు మ్యాథ్స్ టేబుల్స్ పఠించడం ద్వారా వరల్డ్ రికార్డ్ సాధించామని ఆయన తెలిపారు. ఈసారి గణిత ఫార్ములాలను పఠించడం ద్వారా తమ విద్యార్థులు హ్యాట్రిక్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్నారని వెల్లడించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతి నిధులు శ్రీ చైతన్య విద్యాసంస్థకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డును ప్రదానం చేశారని ఆయన తెలిపారు.

# పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**రామడుగు,నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన వంచ రాజిరెడ్డి (సాక్షి రిపోర్టర్) తల్లి మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, మాజి ఎంపిపిలు జవ్వాజి హరిష్, దేశరాజుపల్లి మాజి సర్పంచ్ కోల రమేష్, మార్కెట్ కమీటి వైస్ చైర్మన్ సత్యం రెడ్డి, నాయకులు. వీర్ల నరసింగారావు .పంజాల శ్రీనివాస్ గౌడ్, నేరళ్ళ ఆంజనేయులు గౌడ్, నర్సింగ్ బాబు, రాజశేఖర్, స్వామి, సంతోష్, మార్కెట్ కమీటి డైరక్టర్లు, మాజి ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు సరుకుల పంపిణీ

**రామడుగు నవంబర్ 7(పీసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వన్నారం గ్రామంలో నిరుపేద కుటుంబమైనా గజ్జెల దుర్గమ్మ కు ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని చిటుకూరి శ్రీనివాస్ దృష్టికి రావడం వల్ల వెంటనే స్పందించిన చిటుకూరి శ్రీనివాస్ మిత్రుడైనా ఇరుమాండ్ల స్వప్న-శ్రీనివాస్ వారి కుమారుడైన వేదన్ష్ పుట్టినరోజు సందర్భంగా ఆ కుటుంబానికి నెలకు సరిపడు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రేకుర్తి లో గల వృద్ధాశ్రంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. రామడుగు మాజీ ఎంపీపీ లు తౌటు మురళి, జవ్వాజి హరీష్ వార్డు మెంబర్ గజ్జెల అశోక్, సుధగోని శంకరయ్య, గజ్జెల నర్సయ్య, గజ్జెల అంజయ్య, కొత్తూరి నారాయణ గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలి: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొని విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డులో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని రూపకల్పన చేసి, ప్రతి కుటుంబం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల స్థితిగతులపై సమగ్ర నివేదిక తీసుకొని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే ప్రతి పథకంలో అర్హులను సులభతరంగా గుర్తించుటకు సమగ్ర సర్వే ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరెటర్లు, సూపర్వైజర్లు ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, ఏసీపీ కిషోర్, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సుష్మ, సిఐ క్రాంతి కుమార్, కౌన్సిల్ సభ్యురాలు బండి రాణి-సదానందం, కౌన్సిల్ సభ్యులు మార్క ఉమాదేవి-రఘుపతి, నాయకులు మడికొండ సంపత్, వివిధ శాఖల ఉద్యోగులు, 12వ వార్డు కాలనీవాసులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫీగా భద్రకాళి చెరువు నీరు విడుదల: కలెక్టర్ ప్రావిణ్య

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రకాళి చెరువు నీటిని సాఫీగా విడుదల చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులకు ముందస్తు చర్యలలో భాగంగా శుక్రవారం నుండి చెరువు నీటి విడుదల నేపథ్యంలో గురువారం హనుమకొండ కాపువాడ సమీపంలో ఉన్న భద్రకాళి చెరువు మత్తడితో పాటు కాపువాడ వద్ద ఉన్న నీటి కాలువ, ఎస్టిపి కోసం రెడ్డి పురం జంక్షన్ ప్రాంతంలో గతంలో సాగునీటిపారుదల శాఖ కెనాల్ కోసం మట్టి తీసిన ప్రాంతాన్ని, హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలోని పెద్ద చెరువును హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులతో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నీరు విడుదలకు సంబంధించిన పలు అంశాలపై సాగునీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మీడియాతో మాట్లాడుతూ నగరంలోని భద్రకాళి చెరువు పూడికతో నిండిపోయిందని, దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతూ వస్తుందని..ఇదే విషయం హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రులు పాల్గొన్న సమావేశంలో వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీంతో భద్రకాళి చెరువు పూడికతీత పనులు, చెరువు చుట్టూ ఇతర అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఆదేశాలు అందినట్లు తెలిపారు. భద్రకాళి చెరువులో పూడికతీత పనులను చేపట్టేందుకు ప్రస్తుతం చెరువులో ఉన్న నీటిని మత్తడి ద్వారా ప్రతిరోజు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువు





నీరు నగరంలోని కాల్వ ద్వారా హస న్ పర్తి మండలం నాగారంలోని పెద్ద చెరువుకు చేరుతుందన్నారు. ఒకవేళ నాగారం చెరువు భద్రకాళి చెరువు నుండి వచ్చే నీటితో నిండినట్లయితే ఇప్పటివరకు ఏ విధంగానైతే మత్తడి నుండి కింది ప్రాంతానికి వాగు ద్వారా ఏ విధంగా అయితే వెళ్తుందో అలాగే వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు, రైతులకు, పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నీటి ప్రవాహం సాఫీగా ఉండేటట్టు సాగునీటిపారుదల శాఖ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపడతారన్నారు. కల్వర్టుల వద్ద, కాల్వలలో చెత్త చెదారం, ఇతర ఎలాంటి అడ్డంకులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు నీటిని పెద్ద మొత్తంలో కాకుండా తక్కువ పరిమాణంలో శుక్రవారం నుండి విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. కాలువల పక్కన ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. 10-15 రోజుల్లో భద్రకాళి చెరువులోని నీటిని పూర్తిస్థాయిలో తీసేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువులోని నీటిని తీసే ప్రక్రియను జాగ్రత్తగా చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. భద్రకాళి చెరువులో పూడిక తీయడం వలన నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందని, చెరువు నీరు బాగుండనుందని పేర్కొన్నారు. భద్రకాళి చెరువు పూడికతీయడం వలన రానున్న రోజుల్లో పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. చెరువు నీటిని తీసేసిన అనంతరం పూడికతీత పనులు జరుగుతాయని అన్నారు. భారీ వరదల కారణంగా మురుగునీరు కొంతమేరకు వస్తుందని, మిగతా సమయాల్లో మురుగునీరు అందులో చేరదన్నారు. చెరువు పూడికతీత అనంతరం రానున్న రోజుల్లో బొంది వాగు ప్రాంతం నుండి మురుగునీరు చేరకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మురుగునీటి విషయంలో ఎస్ టి పి ప్లాన్ కోసం మంత్రులు ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాగునీటి పారుదల శాఖ ఈఈ సీతారాం, మున్సిపల్ డిఈ సంతోష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డిటిడిఓ సస్పెన్షన్‌ని వెనక్కి తీసుకోవాలి

**బాధ్యులైన ఏటిడిఓ. వార్డెన్‌లను సస్పెండ్ చేయాలి**

**ఆదివాసీ గిరిజన సంఘల నాయకులు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,నవంబర్7(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లాసాయి కుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వాంతులు, విరోచనలు జరిగిన సంఘటనకు నిర్లక్ష్యం వహించిన వార్డెన్ ని, మరియు ఏ టి డి ఓ ని వెంటనే సస్పెండ్ చేయాలి. అదే విదంగా నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న డి టి డి ఓ సస్పెన్షన్ ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘల నాయకులు డిమాండ్ చేశారు.వార్డెన్ ని, ఏ టి డి ఓ ని సస్పెండ్ చేయకుండా డి టి డి ఓ ని సస్పెండ్ చేయటం లో మాకు చాలా అనుమానాలు ఉన్నాయని తెలిపారు.వెంటనే డి టి డి ఓ సస్పెన్షన్ ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని,ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోవి. కిషన్, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట ప్రదాన కార్యదర్శి. ఆడ జంగు,తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి.పెందోర్ హన్మంతు, తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెట్. ఆత్రం జంగు, తుడుందెబ్బ కాసిపేట మండల గౌరవ అద్యక్షులు. సోయం సూరు. రాయిసిడం జంగు తదితరులు పాల్గొన్నారు.

# తుస్సు, లక్ష్మి బాంబులు, లక్ష్మి కాదు.. ఆటం బాంబులే పేలుతాయి!

**● ప్రజా ధనాన్ని మెక్కిన వారికి చట్టంలో శిక్ష తప్పదు ● అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలా అమలు చేస్తున్నాం ● రూ. 52.34 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు మంత్రి శ్రీనివాస్ రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** తుస్సు బాంబులు, లక్ష్మీ బాంబులు కాదని, త్వరలోనే ఆటం బాంబులే పేలుతాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాయపర్తిలో, వర్ధన్నపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ రామచంద్ర నాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి సుమారు రూ. 52.34 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామం నుండి అన్నారం షరీఫ్ వరకు 7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సభ వద్ద సుమారు రూ. 50.84 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అందులో అమృత్ 2.0 పథకం కింద 34.08 కోట్ల రూపాయల వ్యయంతో వర్ధన్నపేట మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ పనులను ప్రారంభించారు. ఇల్లంద నుండి జగ్గయ్య గూడెం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు,చెన్నారం నుండి ఆశాలపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులకు,సిఎస్ఆర్ కింద వర్ధన్నపేట సిహెచ్ సి హాస్పిటల్ అభివృద్ధి పనులకు,చెన్నారం నుండి పంథిని అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రజాధనాన్ని దోచుకున్న ఎవరికైనా శిక్ష తప్పదని పరోక్షంగా బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి అన్నారు. ప్రజా ధనాన్ని విదేశాలలో ఉంటున్న తమ బందువులకు, అనుచరులకు ట్రాన్స్ఫర్ చేసి మెక్కిన వారికి ప్రజా క్షేత్రంలో శిక్ష పడక తప్పదని పొంగులేటి దీపావళి బాంబులు తుస్సు బాంబులు అయ్యాయని అంటున్న వారికి త్వరలోనే తుస్సు



బాంబులు,లక్ష్మి బాంబులు కాదు ఆటం బాంబులే పేలుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని,గత పదేళ్లలో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 11 నెలల్లో చేసి చూపించామన్నారు. చెప్పిన అంశాలతో పాటు చెప్పని అనేక కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 7.19 లక్షల కోట్ల అప్పు ఉన్నను ముఖ్యమంత్రి సారధ్యంలో దృఢ సంకల్పంతో ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా రైతునే రాజు చేయాలని సంకల్పంతో అర్హులైన రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి,27 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని,ఇంకనూ మిగిలి ఉన్న రూ. 13 వేల కోట్లు డిసెంబర్ చివరిలోగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని దానికి తోడుగా అర్హులైన మరో రెండు మూడు వందల మంది రైతులను రుణమాఫీ చేస్తామన్నారు.రైతు బంధును కూడా ప్రభుత్వం త్వరలోనే అర్హులకు అందజేస్తుందని మంత్రి తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో లక్ష 52 వేల ఇల్లు మంజూరు కాగా 87 మాత్రమే నిర్మించారని మిగిలిన 65 వేల ఇల్లు మొండి గోడలతో అసంపూర్తిగా నిర్మాణం చేశారని,వాటిని ఇందిరమ్మ ప్రభుత్వం తర్వాత నిర్మించి అర్హులకు అందజేయడం జరిగిందన్నారు.20 లక్షల గృహాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అందులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులకు అందజేస్తామన్నారు.సన్న రకం వడ్లకు రైతులకు క్వింటాలు 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.త్వరలో ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డులు అందజేస్తామని ప్రభుత్వ ప్రతి సంక్షేమ ఫలాలు ఆ కార్డు ఆధారంగానే అందజేస్తామని మంత్రి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నాను ఇచ్చిన హామీల్లో కొన్నిటిని అమలు చేశామని మిగిలిన వాటిని కూడా తూచా తప్పకుండా వేరుస్తామని మంత్రి స్పష్టం చేశారు.స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కోరిన విధంగా చెరువు బండ్,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది ఔట్ పేషెంట్ వస్తారని కోరిన మేరకు హాస్పిటల్ అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నియమింప బడిన వర్ధన్నపెట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించి మంత్రి,ఎమ్మెల్యేలు సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఆసరాగా ఉంటూ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని,ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలను 40 శాతం పెంచామన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో అధిక తండాలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ.. తాను డాక్టర్ గా పనిచేసిన వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది అవుట్ పేషెంట్ వస్తారని, 24 గంటలు ఆసుపత్రి పని చేసేలా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. అమృత్ 2.0 పథకం అభివృద్ధి పనుల ద్వారా నగరానికి మంచినీటి సమస్య తీరుతుందని అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్న మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి పొంగులేటి విశేష కృషి కారణంగా త్వరలో ఎయిర్ పోర్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు,ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ,నీటిపారుదల, వైద్య ఆరోగ్య సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత వి. నరేందర్ రెడ్డి**

**జగిత్యాల, నవంబర్ 7(పిసి డబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ నూతన ఎమ్మెల్సీ సభ్యత్వాలు గతంలో కంటే ఎక్కువగా నమోదు అయ్యాయని తెలిపారు.గతంలో 1 లక్షా 97 వేలు ఉంటే ఇప్పుడు 3 లక్షల 50 వేలకు పెరిగాయని అన్నారు., సభ్యత్వ నమోదుకు కృషి చేసిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే నిరుద్యోగ, ఉపాధ్యాయ, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.



# బహుమతులకు పుట్టినిల్లు అంటే ఓరియంట్ సిమెంట్ సున్నపురాయి గనులే

**● అధికారుల ప్రోత్సాహం శ్రమజీవుల కష్టం ఊరికే పోలేదు ● నాడే కాదు ఏనాటి నుండో వస్తున్నాయి బహుమతులు ● సున్నపురాయి గనులలో జల జల పారుతున్న జలపాతాన్ని చూసి ఫిదాకావాల్సిందే**

**కాసిపేట మండల ప్రతినిధి, నవంబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓరియంట్ సిమెంట్ సున్నపురాయి గనులు అంటే దేశ దేశాలలో పేరు తెచ్చుకున్నదే. అధికారుల ప్రోత్సాహం శ్రమజీవుల కష్టానికి



నిదర్శనం, అందుకుంటున్నారు ప్రతి సంవత్సరం బహుమతుల ప్రధానం. సున్నపురాయి గనులలో ఏర్పాటుచేసిన సుందరమైన



పార్కు, కిల కిలల పక్షుల రాగాలు, జాలు వారే జలపాతం, మధ్యలో సుందరమైన కోనేరు అది చూసి అందులో నుంచి బయటికి రాలేరు. డ్రిల్లింగ్ మరియు బ్లాస్టింగ్ సేఫ్టీ మేనేజ్మెంట్ సిస్టంలో వచ్చింది ప్రథమ బహుమానం. ఓరియంట్ సిమెంట్ సున్నపురాయి గనులలో 39వ గనుల భద్రత వారోత్సవాలు2024 హైదరాబాదు రీజినల్ జోన ల్ -2 ముగింపు సభ మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవపూర్ సున్నపురాయి గని టి టి జిఎండిసి లిమిటెడ్( ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్) నందు ఘనంగా నిర్వహించారు. భద్రతా మరియు ఉత్పత్తి రంగాలలో ప్రతిభ కనబరచిన గనులకు బహుమతి ప్రధానోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో దే వాపూర్ సున్నపురాయి గని ఓవరాల్ పర్ఫార్మన్స్ నందు ద్వితీయ బహుమతి డ్రిల్లింగ్ మరియు బ్లాస్టింగ్ సేఫ్టీ మేనేజ్మెంట్ సిస్టంలో ప్రథమ మరియు షేక్ మెన్ వర్కింగ్ లోడింగ్ ట్రాన్స్పుటేషను ఎలక్ట్రికల్ ఇన్స్టాలేషన్ నందు ద్వితీయ బహుమతి సాధించింది. ఈ బహుమతులను డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ శ్రీ నాగేశ్వరరావు చేతుల మీదుగా సంస్థ యూనిటీ హెడ్ బాలగిరిధర్ మరియు రాజశేఖర్ రెడ్డి జనరల్ మేనేజర్ మైన్స్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ పీ సహారే మరియు గని అధికారులు అందుకున్నారు. గనిలో విధులు నిర్వహించే సమిష్టి కృషితో సాధ్యమైందని యునైటెడ్ మరియు జనరల్ మేనేజర్పేర్కొన్నారు.